వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి

శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్



ధారూరు స్టేషన్‌లో సీసీ రోడును ప్రారంభిస్తున్న శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్

ధారూరు, జనవరి 18 : వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని శాసన సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కుక్కింద, నాగారం, దోర్నాల్, ధారూరు స్టేషన్, ధారూరు వ్యవసాయ మార్కెట్, తరిగోపుల గ్రామాల్లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఆర్థిక సంఘం డీఎంఎఫ్టీలు సంయుక్తంగా రూ.25.5 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 36మంది లబ్ధిదారులకు రూ.36,04,176 విలువ చేసే చెక్కులు, 20మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.9.5లక్షలు విలువ చేసే చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కోట్‌పల్లి ప్రాజెక్టు మరమ్మత్తుల నిమిత్తం రూ.120కోట్లు మంజూరు చేశామన్నారు. జనవరి 26 నుంచి భరోసాలో భాగంగా రూ.12వేలు రైతు ఖాతాలోకి జమ అవుతుందని, భూమిలేని నిరుపేదలకు ఏడాదికి రూ.12వేలు ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. వికారాబాద్ నియోజకవర్గానికి 12వేలు ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇండ్లు లేని.. బండల ఇండ్లు ఉన్న అర్హులైన పేదలకు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రేషన్ కార్డుల కోసం గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్నామన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మల్లేశం, ఎంపీడీవో నర్సింహులు, తహసీల్దార్ షాజిదా బేగం, డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్, ఎంపీవో షఫీఉల్లా, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ ఉమేశ్, నాయకులు రాములు, అశోక్, యూనుస్, హన్మంత్ రెడ్డి, రాంరెడ్డి, మాన్‌సింగ్, ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

ర్యాలీలో పాల్గొన్న డీఎస్పీ శ్రీనివాస్, ఎంవీఐ వీరేంద్రనాయక్

పరిగి, జనవరి 18 : వాహనదారులందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని పరిగి డీఎస్పీ శ్రీనివాస్, ఎంవీఐ వీరేంద్రనాయక్ పేర్కొన్నారు. శనివారం పరిగిలో రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా పరిగిలో పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ.. మోటార్ సైకిళ్లు నడిపించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, తద్వారా ఏదైనా ప్రమాదం జరిగితే చిన్న గాయాలతో బయట పడవచ్చని చెప్పారు. కార్లు నడిపించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ప్రతి వాహనం నడిపించే వారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు వాహనాలు తనిఖీ చేసే అధికారులకు చూయించాలని చెప్పారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడిపించరాదని వారు పేర్కొన్నారు. ఈ రెండు కారణాలతోనే ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. రోడ్డులో స్పీడ్ లిమిట్‌కు అనుగుణంగా వాహనాలు నడిపించాలన్నారు. కార్యక్రమంలో పరిగి ఎస్సై సంతోష్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

సాగుకు అనువుగా లేని భూముల వివరాలు సేకరణ

వికారాబాద్ : సాగుకు అనువుగా లేని భూముల వివరాలు సేకరిస్తున్న వ్యవసాయాధికారి జయశంకర్, తదితరులు

వికారాబాద్, జనవరి 18 : వ్యవసాయానికి అనువుగా లేని భూములను గుర్తిస్తున్నామని మోమిన్‌పేట వ్యవసాయాధికారి జయశంకర్ తెలిపారు. శనివారం మోమిన్‌పేట మండల పరిధిలోని కేసారం గ్రామంలోని సాగుకు అనువుగా లేని భూములను అధికారులతో కలిసి పరిశీలించారు. రైతు భరోసా పథకంలో భాగంగా సాగులో లేని భూముల వివరాలను నమోదు చేస్తున్నామని తెలిపారు. వారితో పాటు ఎంపీడీవో విజయలక్ష్మి, ఈవోపీఆర్‌డీ యాదగిరి, వ్యవసాయ విస్తరణ అధికారి పెంటయ్య, సర్వేయర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రవికుమార్ తదితరులు ఉన్నారు.

రాకొండలో..

దోమ : వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి నివేదికను సిద్ధం చేస్తున్నామని డిప్యూటీ తహసీల్దార్ నర్సింహులు అన్నారు. దోమ మండల పరిదిలోని రాకొండలో రైతు భరోసా పథకంలో భాగంగా శనివారం వ్యవసాయ విస్తరణ అధికారితో కలిసి ఆయన గ్రామంలో సందర్శించారు. గుట్టలు, చెట్లు కలిగి ఉండి వ్యవసాయ యోగ్యం కాని భూముల సర్వే నంబర్లను గుర్తించి వాటి వివరాలను సేకరించి నివేదికను రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో శ్రవణ్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

దోమ : రాకొండలో వ్యవసాయ యోగ్యం కాని భూములను పరిశీలిస్తున్న అధికారులు

అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసం సర్వే

కులకచర్ల, జనవరి 18 : ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు కులకచర్ల ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. శనివారం కులకచర్ల మండల పరిధిలోని పీరంపల్లి గ్రామంలో రేషన్ కార్డు, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల కోసం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక చేసేందుకు లబ్ధిదారుల దగ్గరకు వెళ్లిఎంపిక ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు పథకాలకు అర్హులా కాదా అనే విషయాన్ని సర్వే ద్వారా తెలుసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి సంజీవ్‌కుమార్, గ్రామ నాయకులు బసయ్య తదితరులుపాల్గొన్నారు.

పీరంపల్లిలో ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల సర్వేను నిర్వహిస్తున్న ఎంపీడీవో రామకృష్ణ, ప్రత్యేక అధికారి వెంకటయ్య

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
PLOT FOR SALE
★Wanted Reg. clear Plot 300 Sq.yards Moinabad, Chevella. Genuine Seller may Contact: USA WhatsApp: 8153429593.
NT-337385
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

మలుపు.. ప్రమాదానికి పిలుపు

- రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన ముండ్ల పొదలు
- తరచూ జరుగుతున్న ప్రమాదాలు
- గుంతల రోడ్డుతో తప్పని తిప్పలు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

చన్గోముల్-అంగడి చిట్టంపలి ఆర్‌ఆండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా మూలమలుపు వద్ద ఏపుగా పెరిగిన పొదలు

పూడూరు జనవరి 18 : మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రోడ్లు అధ్వాన్నంగా మారాయి. రోడ్డుకు ఇరువైపులా ముండ్ల పొదలు ఏపుగా పెరిగాయి. ఎదురుగా వచ్చే వాహనం కనిపించకపోవడంతో మూల మలుపుల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే పలువురు మృత్యువాత పడిన ఘటనలు ఉన్నాయి. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూడూరు మండల పరిధిలోని హైదరాబాద్ హైవే రోడ్డు అంగడి చిట్టంపల్లి స్టేజీ నుంచి రంగారెడ్డి జిల్లా లాల్‌పహాడ్ చౌరస్తా వరకు 22 కిలోమీటర్ల మేరకు ఆర్‌ఆండ్‌బీ రోడ్డు ఉంది. ఈ రోడ్డుకు ఇరువైపులా దట్టమైన ముండ్ల పొదలు ఉన్నాయి. మూల మలుపుల వద్ద రోడ్డుపై ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చేంత వరకు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. కొంత కాలం క్రితం అంగడి చిట్టంపల్లి గ్రామానికి చెందిన చంద్రయ్య రాత్రి సమయంలో బైక్‌పై చన్గోముల్ నుంచి ఇంటికి వస్తున్నారు. రోడ్డు మూలమలుపు వద్ద దట్టమైన పొదలు ఉండడం, అదే సమయంలో అడవి పందులు ఒకేసారి రోడ్డు పైకి రావడంతో బైక్‌పై నుంచి కింద పడి మృతి చెందాడు. మన్నెగూడ నుంచి చన్గోముల్ వచ్చే రోడ్డుపై పలు మూలమలుపుల వద్ద ఇరువైపులా దట్టమైన పొదలు ఉన్నాయి. ఈ రోడ్డుపై రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొత్త రోడ్డు నిర్మించాలి

చన్గోముల్ గ్రామానికి వచ్చే రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. ఈ రోడ్లపై వాహనాలు నడిపేందుకు వాహనదారులు నరకయాతన పడుతున్నారు. గుంతల రోడ్డుపై కొత్త రోడ్డు నిర్మాణం చేయాలి. హైదరాబాద్-బీజాపూర్ హైవే రోడ్డుకు వెళ్తుంటే కంకల్ నుంచి పొతిరెడ్డిపల్లి వరకు ఉన్న గుంతల రోడ్డుతో పలు అవస్థలు పడుతున్నారు. కడ్మూరు, మేడిపల్లి కలాన్, మన్నెగూడ, చన్గోముల్‌కు వెళ్లే రోడ్డు ఇరు వైపులా ముండ్ల పొదలు ఏపుగా పెరగడంతో మూలమలుపుల వద్ద తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణంతో పాటు రోడ్డుపై ఇరువైపులా ఉన్న దట్టమైన పొదలను తొలగించి ప్రమాదాలు జరుగకుండా చూడాలి. **- రహీత్ ఖాన్, బీఆర్ఎస్ నాయకుడు, చన్గోముల్**

అడుగుకో గుంత

గుంతల రోడ్డుపై వాహనాలు నడిపేందుకు నరకయాతన పడాల్సి వస్తున్నా.. రోడ్డు నిర్మాణంపై అధికారులు దృష్టి పెట్టక పోవడం శోచనీయం. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ రోడ్ల నిర్మాణాలకు నిధులు కేటాయించక పోవడంతో సంబంధిత శాఖ అధికారులు గుంతలు పడ్డ రోడ్ల నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం లేదనే ఆరోపణలు వస్తున్నా యి. నాయకులు, అధికారులు స్పందించి పోతిరెడ్డిపల్లి నుంచి కంకల్ వరకు, చన్గోముల్ నుంచి మన్నెగూడ, కండ్లపల్లి నుంచి అంగడి చిట్టంపల్లి వరకు రోడ్ల నిర్మాణంతో పాటు పలు రోడ్ల ఇరు వైపులా ఉండే పొదలను తొలగించి ప్రమాదాల నివారణకుచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గుంతల మయంగా మారిన మన్నెగూడ-చన్గోముల్ పీఆర్ రోడ్డు

విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలి

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా ఇంటర్ నోడల్ అధికారి శంకర్

వికారాబాద్, జనవరి 18 : ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ బలోపేతానికి అధ్యాపకులు కృషి చేయాలని ఇంటర్ నోడల్ జిల్లా అధికారి ఎన్.శంకర్ అన్నారు. శనివారం వికారాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం, తెలంగాణ వికారాబాద్ జిల్లా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారని వారికి సరైన మార్గదర్శనం చేయాల్సిన బాధ్యత అధ్యాపకులదే అన్నారు. అనంతరం నోడల్ అధికారి శంకర్‌ను సంఘం సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు వెంకటేశ్వర్ రావు, సురేశ్వర స్వామి, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం తెలంగాణ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్, కార్యదర్శి మంజుల, ఉపాధ్యక్షుడు మల్లి నాథప్ప, స్టేట్ కౌన్సిలర్ పండరి, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి బుచ్చయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మహాసభలను విజయవంతం చేయాలి

మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

దోమ, జనవరి 18 : సీపీఎం రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ వికారాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటయ్య మండల అధ్యక్షుడు హెచ్ సత్యయ్య కోరారు. ఈ సందర్భంగా శనివారం దోమ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సంగారెడ్డి పట్టణంలో ఈ నెల 25 నుంచి 28 వరకు జరిగే సీసీఎం తెలంగాణ రాష్ట్ర మహాసభలకు దోమ మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రఘురాం, చెన్నారెడ్డి, మొగులయ్య, శ్రీనివాస్, కిష్టప్ప, బుగ్గయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

విద్యార్థులతో ఏహెచ్‌టీవో హెడ్‌కానిస్టేబుల్ అలీమొద్దీన్

పరిగి, జనవరి 18 : మానవ అక్రమ రవాణాను అరికట్టాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉన్నదని ఏహెచ్‌టీవో హెడ్ కానిస్టేబుల్ అలీమొద్దీన్ పేర్కొన్నారు. మానవ అక్రమ రవాణా అరికట్టడంపై శనివారం మండల పరిధిలోని మిట్టకోడూర్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణాకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు విధిస్తారన్నారు. పిల్లలు, మహిళలు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. చదువుకున్న మహిళలకు ఉద్యోగాలు ఇస్తామంటూ మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు మోసం చేస్తున్నారని అనిపిస్తే వెంటనే 100కు డయల్ చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్‌బాబు, ఉపాధ్యాయులు లక్నాపూర్ శ్రీనివాస్, మధుసూదన్‌రావు, సాదిక్‌అలీ, కవిత, కానిస్టేబుల్ రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మద్గుల్ చిట్టంపల్లి 7వ వార్డుకు చెందిన జపర్‌పల్లి రాములు విజయలక్ష్మి దంపతుల రెండో కుమార్తె చైత్ర పుట్టిన రోజు సందర్భంగా హై స్కూల్‌లోని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులను అందజేస్తున్న కౌన్సిలర్ గోపాల్

- వికారాబాద్, జనవరి 18



పెద్దేముల్‌లోని శ్రీవాణి విద్యా మందిర్ పాఠశాల విద్యార్థుల కోసం గ్రామానికి చెందిన సంతోష్‌కుమార్ పుట్టిన రోజు సందర్భంగా బెంచీలను అందజేయడంతో సన్మానిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, తదితరులు

- పెద్దేముల్, జనవరి 18

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

మర్పల్లి, జనవరి 18 : మండల పరిధజలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన రత్నమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, రత్నమ్మ అంత్యక్రియలకు రూ.5 వేలు పంపారు. స్థానిక పీఏసీఎస్ డైరెక్టర్ యాదయ్య, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి గ్రామస్తులతో కలిసి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి నగదును అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్ రెడ్డి, అలీం, ఖాజా, సుధాకర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బూచన్‌పల్లిలో భక్తిశ్రద్ధలతో బోనాలు

మర్పల్లి, జనవరి 18 : మండల పరిధిలోని బూచన్‌పల్లి గ్రామంలో రెండో రోజు గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. శనివారం మహిళలు బోనాలను అందంగా అలకరించారు. బోనం కుండలతో ఆలయానికి ఊరేగింపుగా వెళ్లారు. డోలు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలతో దుర్గమ్మ, ఎల్లమ్మ తల్లుల ఆలయాలకు వెళ్లి అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతోబోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.. ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

Union Bank of India యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మహబూబ్‌నగర్ రీజియన్
బంగారు ఆభరణముల వేలము ప్రకటన
ఈ క్రింద చూపబడిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శాఖలోని ఖాతాదారులు, తమ బంగారు వస్తువుల హామీపై వ్యవసాయేతర అవసరాలకై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చినప్పటికీ అప్పులు తిరిగి చెల్లించని కారణముగా బ్యాంక్ నిబంధనల ప్రకారం తేది: 07-02-2025, సాయంత్రం 4:00 గంటలకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఈ క్రింది శాఖలో బహిరంగ వేలము వేయబడును.
ఈ క్రింద సూచించిన వివరములు తేది: 18-01-2025 నాటి వరకు అందుబాటులో ఉన్నవి. తేది: 19-01-2025 తరువాత చోటుచేసుకొనే మార్పులను వేలము రోజు పరిగణనలోకి తీసుకోబడదు.
బంగారు ఆభరణముల వేలం వేయు వివరములు
కోటిపల్లి బ్రాంచ్, వికారాబాద్ జిల్లా

	రుణగ్రస్తుని పేరు	ఖాతా నెం.	మొత్తం బరువు గ్రాలో
1	చాకలి శ్రీనివాస్	082516540002813	17.00 గ్రాములు
2	చేపూరి ప్రతాప్ రెడ్డి	082516540001470	17.00 గ్రాములు
	పరిగి బ్రాంచ్, వికారాబాద్ జిల్లా		
1	మాలె బండయ్య	173516630000470	8.10 గ్రాములు
2	మహ్మద్ నయీమ్ పాషా	173516540004453	16.81 గ్రాములు
3	మహ్మద్ నయీమ్ పాషా	173516540006869	34.07 గ్రాములు

షరతులు : - (1) ఖాతాదారులలో ఎవరైనా బ్యాంకు వారి నోటీసులు ఏ కారణము చేతనైనా అందని యెడల నోటీసు తిరిగి వచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్తుకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 2) ఖాతాదారులు ఎవరైనా మరణించియుండిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్తుకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 3) అకట్టుదారులు ఇదే చివరి నోటీసుగా భావించి, బకాయి చెల్లించగలరు. తదుపరి అక్షేపణలు అంగీకరించబడవు. 4) వేలంపందు పాల్గొనదలచినవారు PAN కాపీతో EMD క్రింద రూ.10,000/- తేది: 07-02-2025, ఉ॥ 10:00 గం॥ల మండి 04:00 గంలోపు పైన తెల్పిన శాఖలో చెల్లించి వేలంలో పాల్గొనగలరు. 5) హెచ్చు పాటదారులు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 6) ఎటువంటి కారణము లేకుండా వేలం రద్దుగాని, వాయిదా వేయుటకు బ్యాంకు శాఖ వారికి అధికారము కలదు. 7) వివరాలకు శాఖాధిపతిని బ్యాంకు పనివేళలలో సంప్రదించండి.
తేది:18-01-2025 సం/- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా